

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం 01 మార్చి 2026 7 పేజీలు




# ఏప్రిల్ నుంచి 'సర్' ప్రారంభం




- ఇంటింటి తనిఖీలతో డూప్లికేట్ ఓట్లపై సమగ్ర చెక్
- ఇంటింటి తనిఖీలతో ఓటరు వివరాల ధృవీకరణ
- డిజిటల్ ఎన్యూమరేషన్ ఫారమ్‌తో సమాచారం సేకరణ
- ఆధార్ అనుసంధానంతో డూప్లికేట్ ఓట్ల గుర్తింపు
- చనిపోయిన, మారిన ఓటర్ల తొలగింపు ప్రక్రియ
- 18 ఏళ్లు నిండిన వారికి కొత్తగా నమోదు అవకాశం

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణలో ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమలు చేయనుంది. నిజమైన ఓటర్లను ఖచ్చితంగా గుర్తించడం, అర్హతలేని మరియు డూప్లికేట్ నమోదులను తొలగించడం, కొత్త అర్హులైన యువతను జాబితాలో చేర్చడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, అసోం, కేరళ వంటి రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను అమలు చేసిన ఎన్నికల సంఘం, ఇప్పుడు తెలంగాణతో పాటు మరో 22 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా 'సర్' చేపట్టేందుకు సిద్ధమైంది.ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాలో ఉన్న వివరాలను కుటుంబ సభ్యుల సమాచారంతో సరిపోల్చి పరిశీలిస్తారు. ప్రతి ఓటరికి ప్రత్యేక డిజిటల్ ఎన్యూమరేషన్ ఫారం అందజేసి, అందులో పేరు, వయస్సు, చిరునామా వంటి వివరాలు సరిగా ఉన్నాయో లేదో



ధృవీకరించి సంతకం తీసుకుంటారు. గుర్తింపు ధృవీకరణలో భాగంగా ఆధార్ అనుసంధానాన్ని ప్రామాణికంగా ఉపయోగించి ఒకే వ్యక్తి పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో నమోదైన డూప్లికేట్ ఓట్లను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేస్తారు.

(మిగతా 2లో)

## కెసిఆర్‌కు పట్టిన గతే...

# ముఖ్యమంత్రి రేవంత్ ఉద్దీన్‌కు పట్టడం ఖాయం

- కామారెడ్డి జిల్లాలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పుతుంది
- ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



గతంలో సీఎం కేసీఆర్ హిందువులపై అవమానించే విధంగా హిందుగాళ్లు బొందు గాళ్లు అంటే తెలంగాణ ప్రజలు ఆయనను బొంద పెట్టారని ఆయనకు పట్టిన గతే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పట్టడం ఖాయమని ఇందూరు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం కామారెడ్డి నుండి బాన్సువాడకు వెళ్తున్న ఎమ్మెల్యేని గాంధారి క్రాస్ రోడ్ లో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో దేవి దేవతల మీద ప్రమాణం చేసి గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో హిందూ ఆలయాలపై, దేవతలపై, హిందూ మహిళలపై దాడులు జరగడం అరాచకమని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం గుండాయిజానికి పరాకాష్ట అని విమర్శించారు. మన మున్సిపల్ ఎన్నికల తర్వాత కామారెడ్డిలో తమ ఎమ్మెల్యే పై దాడులు, బాన్సువాడ పట్టణంలో హిందూ మహిళపై దాడి ఘటన, ఓల్డ్ సిటీలో హనుమాన్ ఆలయం పై దాడి ఘటన చూస్తుంటే హిందువులందరూ కాంగ్రెస్ పార్టీపై విసిగిపోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. రేవంత్ రెడ్డి గా ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి కాంగ్రెస్ అంటే ముస్లిం ముస్లిం అంటే కాంగ్రెస్ అని చెప్పడమే కాకుండా తనను రేవంత్ ఉద్దీన్ అని పలకమని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. ఇకపై ఇలానే హిందూ దేవతలపై హిందూ ఆలయాలపై, హిందూ ప్రజలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని రేవంత్ సర్కార్ కి తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## పీఎంశ్రీ పాఠశాలలను

# పరిశీలించిన సెంట్రల్ నోడల్ అబ్జర్వర్

- కలెక్టరేట్‌లో ప్రధానోపాధ్యాయులతో సమీక్ష

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి 2లో




# దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్....

- మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 2లో



# పీఎంశ్రీ పాఠశాలలను పరిశీలించిన సెంట్రల్ నోడల్ అబ్జర్వర్

## - కలెక్టరేట్‌లో ప్రధానోపాధ్యాయులతో సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలో పీఎంశ్రీ నిధులు మంజూరైన పాఠశాలలను సెంట్రల్ నోడల్ అబ్జర్వర్ దేవేంద్ర కుమార్ రాయ్(జాయింట్ సెక్రెటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పీఎం శ్రీ నిధులతో కంజర, నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయం పాఠశాలలలో చేపడుతున్న పనులను, జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పీఎం శ్రీ నిధులు మంజూరు చేసిన 40 పాఠశాలలకు చెందినా ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. పీఎం శ్రీ పాఠశాలలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. సెంట్రల్ నోడల్ అబ్జర్వర్ దేవేంద్ర కుమార్ మాట్లాడుతూ, పీఎం శ్రీ కార్యక్రమాల అమలు పట్ల పాఠశాలల్లో ఉపాధ్యాయులు శ్రద్ధ కనబరుస్తున్నారని అభినందించారు. విద్యార్థులు కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ప్రగతిని కనబరుస్తున్నారని, ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తన పరిశీలనలో గమనించినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో పరిశుభ్రత, కిచెన్ గార్డెన్ల నిర్వహణ ఎంతో బాగుందని సంతృప్తి వెలిబుచ్చారు. కార్యక్రమాలను ఉపాధ్యాయులు అందరూ వారి వారి సామర్థ్యాలు ఇష్టాలకు అనుగుణంగా బాధ్యతలు తీసుకొని సమన్వయంతో పని చేసినట్లయితే అద్భుతమైన ఫలితాలు సాధించబడతాయని సూచించారు. పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాల అమలు కోసం సమయం ఇచ్చినట్లయితే సరైన విధంగా ప్లాన్ చేసుకొని ఇంకా మంచి ఫలితాలు సాధించగలుగుతామని హెడ్ మాస్టర్ లు అభిప్రాయాలను వెలిబుచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, సెంట్రల్ అబ్జర్వర్ పాఠశాలలలో కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి అభినందించడం సంతోషంగా ఉందని, ఈ స్ఫూర్తిని కొనసాగించడానికి జిల్లా విద్యాశాఖకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తామని అన్నారు. గత ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల హెచ్.ఎంలను ఈ సందర్భంగా అభినందించారు. పీఎం శ్రీ పాఠశాలల హెచ్.ఎంలు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి వల్ల విద్యార్థులు నుండి బాసర ట్రిపుల్ ఐ.టీ, ఇతర ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో ప్రవేశాలు సాధిస్తున్నారని అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, పీఎం శ్రీ నిధులను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ బడులలో సదుపాయాలను పెంపొందించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ఆర్.జే.డీ విజయలక్ష్మి బాయి, రాష్ట్ర అకాడమిక్ మానిటింగ్ ఆఫీసర్ శ్రీనాథ్, ఏ,డి నాగజ్యోతి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# స్పష్టమైన చూపు – సురక్షిత డ్రైవింగ్‌కు కీలకం.... రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరైవ్--ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా, కామారెడ్డి జిల్లా యస్పి యం రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎల్లారెడ్డి డియస్పి యస్. శ్రీనివాస్ రావు పారంభించారు. రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఎల్లారెడ్డి వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ రామ్మోహన్ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన డ్రైవర్లకు కంటి అద్దాలను ఎల్లారెడ్డి డియస్పి యస్. శ్రీనివాస్ రావు ఎల్లారెడ్డి సీఐ మరియు నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా డియస్పి యస్. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాలను నడిపే డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రయాణికులను వారి గమ్యస్థానా లకు సురక్షితంగా చేర్చే బాధ్యత డ్రైవర్లపై ఉందని పేర్కొన్నారు. కంటి చూపు సమస్యలతో వాహనం నడపడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని, అందువల్ల డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరి గా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అధిక వేగం, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ వినియోగం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ శిబిరం నిర్వహణకు సహకరించిన రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి నాగిరెడ్డిపేట ఎస్‌హెచ్‌ఓ భార్గవ్ గౌడ్ గారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, నాగిరెడ్డిపేట ఎస్‌హెచ్‌ఓ భార్గవ్ గౌడ్ పోలీసు సిబ్బంది, పలువురు డ్రైవర్లు వైద్యులు పాల్గొన్నారు.

## సనాతన హిందూ సంస్కృతి

# సంప్రదాయాలకు ప్రతీక మేరు కులస్తులు

### - ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



సనాతన హిందూ సంస్కృతి సంప్రదాయాలకు మేరు కులస్తులు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారని వారు కుట్టే కుట్టు మిషన్లకు పూజ చేయనిదే బట్టలు కూడా కుట్టరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అది వారికి ఉన్న హిందూ సంస్కృతి యొక్క గొప్పదనం గౌరవం అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఐక్యతకు మారుపేరు మేరు కులస్తులు అని ఎమ్మెల్యే గారు అన్నారు. టైలర్స్ డేకు తనకు ఎనలేని సంబంధం ఉందని, ప్రతి టైలర్స్ డే రోజున మేరు కులస్తులు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని వారికి ప్రోత్సాహం అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా టైలర్స్ బట్టలు కుడితేనే మాలాంటి రాజకీయ నాయకులు ఖద్దరు బట్టలు ధరిస్తారని ఆయన అన్నారు. ప్రతివారు కూడా రెడీమేడ్ దుస్తులకు దూరంగా ఉండి దర్జీలు కష్టపడి కుట్టే బట్టలను ధరించాలన్నారు. ఈ సందర్భంగా మేరు కులస్తులలో అత్యంత పేదవారు గా ఉన్న టైలర్స్ కు ఎమ్మెల్యే తమ ట్రస్ట్ ద్వారా పది కుట్టు మిషన్లు ఉచితంగా అందజేశారు. దీంతో మేరు కులస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ని వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మేరు కుల సంఘం అధ్యక్షులు హన్మంతరావు, కార్యవర్గం సభ్యులు. బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మి నారాయణ, చింతకాయల రాజేందర్, బెల్లల్ శశాంక్ , బీజేపీ నాయకులు పండు బంటు ప్రవీణ్, మురళి, పవన్ ముండా, శివ, పంచారెడ్డి సురేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో

# ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలి...

### - గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వెల్లడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



శనివారం రోజున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం హేయ్ అన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమీక్ష సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు యుద్ధ ప్రాతిపదికన ఎక్కువ మంది కూలీలతో పని కల్పించాలని అదేవిధంగా పని ప్రదేశాలలో నీడ నీరు మరియు ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు అదే విధంగా ఉపాధి హామీ పథకంలో అన్ని పనులు ప్రారంభించాలని లేబర్ బడ్జెట్ అచ్చి చేయాలని లేని యెడల ఎంపీడీవోల పైన తీవ్రమైనటువంటి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల కామారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి మరియు జిల్లాలోని మండల ఎంపీడీవోలు ఏపీవోలు పాల్గొన్నారు ఈ సమావేశంలో ఇందిర మైండ్లు సరిత గతిన పూర్తి చేయాలని మరియు 100 రోజుల కార్యశరణ ప్రణాళికలు అమలు చేయాలని అదే విధంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు తూచా తప్పకుండా పాటించాలని లేబర్ మొబలైజేషన్ ఎక్కువ మొత్తంలో చేయాలని ఉపాధి కూలీలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని వారి నాదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మందు మోహన్ తో పాటు ఇతర శాఖల అధికారులు డిఆర్డిఏ పిడి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నుంచి 'సర్' ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చనిపోయిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారు, అనర్హులు లేదా ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్న వారి పేర్లను తొలగించే ముందు నోటీసులు జారీ చేసి తగిన పరిశీలన అనంతరం జాబితా నుంచి తొలగిస్తారు. అదే సమయంలో 18 ఏళ్లు నిండిన యువతకు కొత్తగా ఓటరు హక్కు నమోదు చేసుకునే అవకాశాన్ని కూడా ఈ సర్వేలో కల్పిస్తారు. నగర ప్రాంతాల్లో తక్కువ ఓటింగ్ శాతం నమోదవడానికి ఓటరు జాబితాలోని లోపాలే ప్రధాన కారణమని ఎన్నికల సంఘం భావిస్తోంది. డూప్లికేట్, ఫేక్ నమోదులు ఎన్నికల పారదర్శకతకు భంగం కలిగించే అవకాశముండటంతో, 'సర్' ద్వారా డిజిటల్ ఆధారిత పరిశీలనతో శుద్ధి ప్రక్రియను చేపడుతోంది. గతంలో కొన్ని రాష్ట్రాల్లో లక్షలాది అక్రమ ఓట్లను గుర్తించి తొలగించిన అనుభవంతో, తెలంగాణలో కూడా ఇదే తరహా సమగ్ర ప్రక్షాళన జరుగనుందని అధికారులు చెబుతున్నారు. బీఎల్వోలు ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారంలు అందించి వాటిని నింపడంలో ఓటర్లకు సహాయం చేసి, ఫారంలు స్వీకరించిన తర్వాత రసీదులు ఇస్తారు. ఓటర్లు కూడా తమ ఓటరు కార్డులోని వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించి అధికారులకు సహకరించాలని ఎన్నికల వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ సమగ్ర ప్రక్రియతో ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా మారి ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం అవుతుందని ఎన్నికల అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్....

### - మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో "దోమల నివారణ – ప్రత్యేక డ్రైవ్" : మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. కామారెడ్డి పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, పెరుగుతున్న దోమల ఉధృతిని అరికట్టేందుకు మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో రేపటి నుండి పట్టణవ్యాప్తంగా "దోమల నివారణ ప్రత్యేక డ్రైవ్" చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల పట్టణంలోని పలు వార్డుల్లో దోమల సమస్య తీవ్రంగా ఉందని ఫిర్యాదులు అందుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య అంశాలుప్రత్యేక సమీక్ష: ఈ కార్యక్రమ నిర్వహణపై మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరిగింది. పట్టణంలోని మొత్తం 49 వార్డుల్లో విడతల వారీగా రసాయనాల పిచికారి చేపట్టాలని ప్రణాళిక సిద్ధం చేశాం. వార్డు మెంబర్ల భాగస్వామ్యం: ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు అందరూ క్రియాశీలకంగా పాల్గొనాలి. ప్రతి కౌన్సిలర్ తమ వార్డులోని గల్లీ గల్లీ తిరుగుతూ, ఎక్కడైతే నీరు నిల్వ ఉందో అక్కడ వెంటనే క్లీనింగ్ చేయించి, యాంటీ–లార్వా ఆపరేషన్లను పర్యవేక్షించాలని కోరారు. ఫాగింగ్ మరియు స్ప్రేయింగ్: దోమల గుడ్లను నిర్మూలించడానికి డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్ వేయడం, గడ్డి మందు కొట్టడం మరియు సాయంత్రం వేళల్లో ఫాగింగ్ మిషన్ల ద్వారా పొగ వేయడం వంటి పనులను ముమ్మరం చేస్తాం. ప్రజలకు విజ్ఞప్తి: మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం 'డ్రై–డే' పాటించాలని చైర్‌పర్సన్ విజ్ఞప్తి చేశారు. "ప్రజారోగ్యం విషయంలో మా ప్రభుత్వం మరియు మున్సిపల్ యంత్రాంగం రాజీ పడదు. వార్డు మెంబర్లందరి సహకారంతో కామారెడ్డిని దోమల రహిత పట్టణంగా మార్చడమే మా లక్ష్యం" అని ఉమారాణి శ్రీనివాస్ గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మజీద్, మహేష్, బబులు, ఆన్వార్, వేణు, జావీద్ సానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్, జావన్లు పాల్గొనడం జరిగింది.

# వ్యక్తి అస్థి పంజరం లభ్యం.

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ సిర్పూర్ గ్రామానికి చెందిన ఈర్ల సాయిలు (64) నాలుగు నెలల కిందట ఇంట్లో నుంచి వెళ్లగా ఆయన అస్థి పంజరం స్థానిక అటవీ ప్రాంతంలో గుర్తించారు. ఘటన స్థలాన్ని ఎస్ఎచ్వో సుస్మిత పరశీలించారు. ఆమె వెల్లడించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సాయిలు గతేడాది నవంబర్ లో అదృశ్యం కాగా బాధిత కుటుంబీకుల పిర్యాదు మేరకు పోలుసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన గొర్ల కాపరి సిర్పూర్ గుట్ట ప్రాంతానికి జీవాలను మేతకు తీసుకెళ్లారు. అక్కడ గుర్తు తెలియని ఆస్థి పంజారాన్ని గమనించి గ్రామస్తుల ద్వారా పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటన స్థలానికి చేరుకొని పరశీలించారు. మృతదేహం కుళ్ళిపోయి ఆస్థి పంజరం మాత్రమే ఉండగా పక్కన ఉన్న వస్తువులు, దుస్తుల ఆధారంగా అదృశ్యమైన సాయిలుగా గుర్తించారు. ఘటన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని ఆయన భార్య గంగవ్వ, కుమారుడు సాయికి అప్పగించినట్లు ఎస్ఎచ్ వో పేర్కొన్నారు.

# ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే ప్రయత్నం మానుకోవాలి

**-తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం -(తపస్)TPUS రాష్ట్ర కార్యదర్శి పుల్గం రాఘవరెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో విద్యావ్యవస్థ లో సంస్కరణల పేరిట ప్రభుత్వం తీసుకు వస్తున్న కొన్ని చట్టాలు, ఉత్తర్వులు విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం మాట అటుంచి గందరగోళాన్ని సృష్టించే విధంగా కొనసాగుతో ందని,G.O.25 పేరుతో ప్రభుత్వ పాఠశాలల హేతుబద్దీకరణ వందలాది ప్రాథమిక పాఠశాలను పూర్తిస్థాయిలో మూసివేసేదిశగా కన్పిస్తుందని, నివేదికల పేరిట బోధనేతర పనులు అప్పజెప్పి నాణ్యమైన బోధన కార్యక్రమం విద్యార్థులకు అందకుండా పోవడం శోచనీయం. ఉపాధ్యాయ లోకాన్ని ఉద్దేశిస్తూ పాలక యంత్రాంగం ఇచ్చే ప్రకటనలు ఉపాధ్యాయుల ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్నీ దెబ్బతీస్తున్నాయి.తెలంగాణ విద్యా కమిషన్ నివేదిక సూచనల పేరిట పతాక



శీర్షికలో ఉపాధ్యాయుల వేతనాలు అధికంగా ఉన్నాయని, ప్రమాణాలేవి సూచించకుండా పనితీరు బాగోలేకపోతే సర్వీస్ నుంచి తొలగిస్తా మని చెప్పడం తీవ్రంగా ఖండిస్తున్నాం.తెలంగాణ విద్యా విధానం పేరిట, జాతీయ విద్యా విధానం ను పక్క దోవ పట్టించే విధంగా విద్యార్థులకు మాతృభాషను దూరం చేస్తూ కేవలం ఆంగ్ల మాధ్యమం గానే బోధించాలి అని చెప్పడం విడ్డూరం అని ప్రాథమిక విద్యా బోధనకు నిర్దేశించిన ఐ.జు.ఎ ను రద్దు చేస్తామనడం, ఇంటర్మీడియట్ విద్య పైన సందిగ్ధం మొదలైన అంశాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని,సంస్కరణల పేరుతో ఉపాధ్యాయుల హక్కులను కాలరాస్తూ, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయకుండానే ఒంటెత్తు పోకడలతో ఒత్తిడి కలిగించే ప్రయత్నాలు ఇప్పటికైనా ప్రభుత్వం మానుకోవాలని, ఈ ధోరణి తో విద్యార్థులకు, సమాజానికి విద్యా వ్యవస్థ పై విశ్వాసం సన్న గిల్లే అవకాశాలు ఉన్నాయని జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి పుల్గం రాఘవరెడ్డి, జిల్లా అధ్యక్షులు భునేకర్ సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చాటాపూర్, సత్యనారాయణ మరియు రాష్ట్ర ,జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జీవన్ ఉచిత దంత వైద్య సేవలు

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడలో సామాజిక సేవలో ఎప్పుడూ ముందు ండే రుక్మిణి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ దంత వైద్యు లు డాక్టర్ అచ్చుకట్ల జీవన్ మరోసారి తన సేవా కార్యక్రమాలతో ప్రజలముందుకువచ్చా రు.గతంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించేం దుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చి,ఓటు హక్కు ను వినియోగించుకున్న వారికి ఉచిత దంత పరీక్షలు నిర్వహించి ప్రశంసలు అందుకున్న ఆయన,ఇప్పుడు విద్యార్థుల కోసం ప్రత్యేక సేవలను ప్రకటించారు.విద్యార్థులకు శుభవార్త.SSC, ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు నర్సింగ్ చదువుతున్న విద్యార్థులకు ఎత్తు, వంకర పళ్ల సరిచేయించు కోవ దానికి ప్రత్యేక కన్సెషన్ ప్రకటించారు.సాధారణ క్లిప్పులతో పాటు అత్యాధు నిక ఇన్విజిబుల్ అలైనర్స్ సౌకర్యాన్ని కూడా అందు బాటులో ఉంచారు. పరీక్షల సమ యంలో విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో నవ్వేందుకు,అందమైన చిరునవ్వు కలిగేందుకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరమని డాక్టర్ జీవన్ తెలిపారు. తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించడం తమ లక్ష్యమని చెప్పారు.ఎక్కడ సంప్రదించాలి.రుక్మిణి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదురుగా, మెయిన్ రోడ్, బాన్సువాడలో ఈ ఆసు పత్రి ఉంది.దూర ప్రాంతా ల నుంచి వచ్చే వారు ముందుగా ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు. ఫోన్: 08466-227662,విద్యార్థుల దంత సంరక్షణపై శ్రద్ధతో ముందుకు వస్తున్న డాక్టర్ జీవన్ సేవలను పలువురు ప్రశంసిస్తున్నారు.

## సైన్స్ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

**- మండల విద్యాధికారి**

**సూర్య- బిక్కనూర్**



సైన్స్ విద్యార్థులకు భవిష్యత్ కు పునాదని, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు రూపొందించిన సైన్స్ పరికరాలను ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శించారు. అనంతరం సైన్స్ పై విద్యార్థులు వ్యాస రచన, ఉపన్యాసం, సైన్స్ రంగోలి, వివిధ సైన్స్ ప్రయోగాలను ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు ప్రారంభించిన వార్డు సభ్యుడు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక తొమ్మిదో వార్డులో తీవ్ర నీటి ఎద్దడి ఉందని, ప్రస్తుతం వేసవికాలం ప్రారంభమైనందున మరింత నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని కాలనీవాసులు 9వ వార్డు సభ్యుడు గజ్జె వేణు కుమార్ కు వివరించగా, వెంటనే స్పందించిన వార్డు సభ్యుడు వేణు కుమార్ నీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాడు..సుమారు 200 మీటర్ల మేరకు నూతన పైప్ లైన్ ఏర్పాటుకు సర్వే చేపట్టారు. నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ ప్రతినిధి రవీందర్, బీరుసింగ్, అర్జిత్ సింగ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## వాసవి హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్

**సూర్య బాన్సువాడరూరల్**



జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని బాన్సువాడ పట్టణం లోని వాసవి హైస్కూల్ లో శనివారం ఘనంగా సైన్స ఫెయిర్ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా రూపొం దించిన వివిధ సైన్స్ ప్రయోగాత్మక నమూనాలు ప్రదర్శించగా, వాటిని తిలకించిన తల్లిదండ్రులు మరియు అతిథులు ప్రశంసల వర్షం కురిపించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు,విద్యుత్ ఉత్పత్తి విధానాలు, రోబోటిక్స్,వ్యవసాయ సాంకేతికత వంటి విభిన్న అంశాలపై ఆకర్షణీయ నమూనాలు రూపొందించారు. కొన్ని నమూనాలు ప్రత్యక్ష ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.విద్యార్థుల సృజనాత్మ కత, పరిశోధనా దృక్పథం, విజ్ఞానా సక్తి స్పష్టంగాకనిపించాయి.ఈసందర్భంగా ప్రధానోపా ధ్యాయురాలు లక్ష్మీ శ్వేత మాట్లాడుతూ, వాసవి విద్యార్థులు విద్యారంగంలోనే కాకుండా సైన్స్,సాం స్కృతిక, క్రీడా కార్యక్రమాల్లోనూ ఎప్పుడూ ముం దంజలో ఉంటారన్నారు ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొం ది స్తాయి అని పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెం ట్ పాలకుర్తి విజయ్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు మేనేజ్ మెంట్ ఎల్ల ప్పుడూ ప్రోత్సహి స్తుందని తెలి పారు. మేనేజ్ మెంట్ ప్రతినిధి మోటమర్రి సంధ్యా రాణి విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని పెంపొందిం చడంతో పాటు, భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలనే స్ఫూర్తిని కలిగించిందని నిర్వాహకులు తెలిపారు.

## పౌర హక్కుల పరిరక్షణ చట్టంపై అవగాహన

**సూర్య రెంజల్**



కుల వివక్షతను నిర్మూలించడం పౌరుల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ శ్రవణ కుమార్ తెలిపారు. రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పౌర హక్కుల పై అవ గాహన సదస్సును స్థానిక సర్పంచ్ ఆవుల సవిత నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కుల వివక్షతను నిర్మూలి ంచడం పౌరుల హక్కుల పరిరక్షణ చట్టపరమైన అవగాహన,గ్రామాలలో ప్రజల సమస్యలపై చర్చి ంచడం కుల వివక్షతకు సంబంధించిన ఫిర్యాదు లను పరిష్కరించడం జరుగుతుందన్నారు.గ్రామాలు,మండల కేంద్రాలలో దళిత,బహుజన హక్కుల పరిరక్షణ కోసం గ్రామ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కమలాకర్, బీసీ సంక్షేమ వసతి గృహ వార్డెన్ స్రవంతి, ఉప సర్పంచ్ జ్యోతి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత,మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు ఇర్షాద్ అలీ, కృష్ణ తేజ హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, తాము పాటించడమే కాకుండా తమ తల్లిదండ్రులకు రోడ్డు నియమ నిబంధనలు చెప్పాలని వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



విద్యార్థులు గణితంతో పాటు సైన్స్ లో కూడా రాణించాలని సర్పంచ్ ధనూరి నరసవ్వ అబ్బయ్య అన్నారు. రెంజల్ మండలంలోని దూపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థులు గణితం తో పాటు సైన్స్ లో కూడా రాణించాలని, డాక్టర్లు, నర్సింగ్ తో పాటు వ్యవసాయ రంగాలలో కూడా అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టినటువంటి ప్రయోగాలను ప్రదర్శించిన వాటిని సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఉప సర్పంచ్ రాణి, వార్డు సభ్యులు అజయ్, లక్ష్మణ్, పాఠశాల చైర్మన్ గంగామణి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాబన్న, మాజీ విడిసి అధ్యక్షులు లింగన్న యాదవ్, సైన్స్ టీచర్లు ప్రభాకర్,మయూరి, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, రాధా, రాజే శ్వర్,కృష్ణ విద్యార్థిని,విద్యార్థులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**సూర్య కమ్మర్‌పల్లి**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బషీరాబాద్ గ్రామ ంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం ప్రధానోపాధ్యాయులుగా లక్మ వర్షిత్, గోపాల్ ఆఫీస్ సబార్డినేట్ గా బాధ్యత నిర్వర్తించడం జరిగింది మరియు ఉత్తమ బోధన చేసిన తోపారం వందన కు మొదటి బహుమతి టి శివ ప్రియ కు రెండవ బహుమతి బి హర్షవర్ధని మూడో బహుమతు లను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అందించడం జరిగింది. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్ని వృత్తుల్లో అతి ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని విద్యార్థులు వారి యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది. భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిని ఇష్టంగా స్వీకరిస్తామని పిల్లలు పేర్కొనడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులను అందజేశారు. పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే మద్దతుతో పథకాలు సమర్థంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# మార్చి 1 ఆదివారం నాడు మేయర్, చైర్ పర్సన్ కౌన్సిలర్ల కు సన్మానం

## - కామారెడ్డి ముదిరాజ్ సంఘ భవనంలో ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు సన్మానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మార్చి 1న ఆదివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ లో పట్టణ ముదిరాజ్ సంఘ భవనంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు సన్మానం చేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు పున్న రాజేశ్వర్, ఇతర జిల్లా ముదిరాజ్ మహాసభ నాయకులు, పట్టణ ముదిరాజ్ సంఘ నాయ కులు తెలిపారు. ముదిరాజ్ భవనంలో విలేక రులతో రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లా డారు. నిజామాబాద్ మేయర్ గా నూతనంగా ఎన్నుకో బడిన ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లాలోని ఇతర కార్పొరేటర్, కౌన్సిలర్లకు ఆదివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేస్తున్నట్లు తెలిపారు.



కామారెడ్డి మున్సిపాలిటీలో ఏడుగురు ముదిరాజులు కౌన్సిలర్లు గా ఎన్నికయ్యారని, నిజామాబాద్ కార్పొరేటర్, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపాలిటీలకు చెందిన ముదిరాజ్ ప్రజాప్రతి నిధులకు కౌన్సిలర్ల కు సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి మున్సి పాలిటీల చరిత్రలో గతంలో ఎన్నడు ముదిరాజు లు మేయర్, చైర్ పర్సన్ గా ఎన్నిక కాలేదని ఈసారి మున్సిపల్ ఎన్నికలలో పట్టణవాసులు ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు అవకాశం ఇచ్చారని, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు సన్మాన సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముది రాజులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సన్మాన సభను విజయవంతం చేయాలని పున్న రాజేశ్వర్ ఇతర నాయకులు కోరారు. కార్యక్రమ ంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు భూపాల్ విజయానంద్, నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లు కాళ్ల రాజమణి గణేష్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, పిట్ల వేణు గోపాల్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాళ్ల గంగరాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు దాదే బాలరాజు, పిల్లి మల్లేష్, చింతల రమేష్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## మేరు కులస్తుల సమస్యలు పరిష్కరించాలని డీఏఓకు వినతి

**సూర్య బాన్సువాడ రూరల్**



మేరు కులస్తుల న్యాయమైన డిమా ఒడ్లను పరిష్కరించాలని కోరుతూ బాన్సువాడ మేరు సం ఘం సభ్యులు శనివారం సబ్ కలెక్టర్ కార్యా లయంలోని డీఏఓకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంద జేశారు.మేరు కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వారికి ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా చర్య లు తీసుకోవాలని సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠశా లల సంక్షేమ హాస్టళ్లలో మరియు ఇతర ప్రభుత్వ శాఖల యూనిఫాంల కుట్టే పనులను మేరు కులస్తులకు కేటాయిం చాలని వారు కోరారు.అదేవిధంగా ఆధునిక సాంకేతికతతో కూడిన జూకి కుట్టు యంత్రాలను సబ్సిడీపై అంది ంచాలని, బీసీ కార్పొ రేషన్ ద్వారా ప్రతి కార్మికునికి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు రుణాలను 80 శాతం సబ్సిడీతో మంజూరు చేయా లని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సంఘం అధ్య క్షులు విటూరి హను మాన్లు, పట్టణ ఉపాధ్యక్షులు కొట్టురు మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు సిలాం కోటి మహేష్, రుద్రంగి మహేందర్, కొట్టురు సురేష్, నందు, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బోర్గం (పీ) పాఠశాలలో సైన్స్ డే

**సూర్య మోపాల్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోర్గం (పీ) నందు సైన్స్ డే సంద ర్భంగా విద్యార్థులు వివిధ ప్రదర్శ నలు ప్రదర్శించా రు.సైన్స్ కు సంబంధించి ముగ్గుల పోటీలు, విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ సూత్రాల ఆధారంగా పనిచేసే వస్తువులు మెడల్స్ తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. పాఠశాల విద్యార్థులు వీటిని తిలకించి వివిధ సైన్స్ సూత్రాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యుడు శంకర్ రామానుజ చిత్ర పటానికి పూల మాల వేసి శాస్త్ర వేతల కృషిని పిల్లలకు వివరించారు.ప్రతి ఒక్కరు సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండా లని అన్నారు.ఈ కార్యక్రమానికి గైడ్ టీచర్ గా అనుపమ, సంధ్యారాణి, వినోద్, వేణు, శ్యాం ప్రసాద్,లింగం ఇతర ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాను చాటాలి

### - బోధన్ డివిజన్ యూత్ అధ్యక్షులు

**సూర్య రెంజల్**



రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బోధన్ డివిజన్ లో కాంగ్రెస్ సత్తాను చాటాలని బోధన్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు కార్తిక్ యాదవ్ అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని సాటాపూర్ లో బోధన్ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. .కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కి వెన్నుముక అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తన వైఫల్యా లను కప్పిపుచ్చుకోవడానికి జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ మరియు ఇతర యూత్ కాంగ్రెస్ నాయకులను అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులను గురి చేయడం సబబు కాదు అని అన్నారు. రానున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తను చాటాలన్నారు. గతంలో సర్పంచ్,మున్సిపల్ ఎన్నికల్లో పని చేశామో అలాగే రానున్న ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ నిర్దేశించిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నా రు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్బోల్ల శ్రీకాంత్,బోధన్ మండల అధ్యక్షులు యాగ్నేష్,రెంజల్ మండల యూత్ అధ్యక్షులు గైని కిరణ్, కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ ప్రకాష్, నిరడి గంగాధర్,శంకర్ పాల్గొన్నారు.

## గ్రామాలలో కుల మతాలకతీతంగా కలిసిమెలిసి ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



గ్రామాలలో కుల మతాలకతీతంగా కలిసిమెలిసి ఉండాలని, మండలంలోని ఇసన్నపల్లి గ్రామ సర్పంచ్ మేకల రాములు చెప్పారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ బాలయ్య మాట్లాడుతూ గ్రామాలలో రెండు గ్లాసుల విధానం ఉండవద్దని, అందరూ కలిసికట్టుగా ఉండి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి సుమేధ,జి పి ఓ రమేష్,పోలీస్ కానిస్టేబుల్ వినయ్ కుమార్, రమేష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీ,ఎమ్మెల్సీ కవిత ను కలిసిన జాగృతి నాయకులు

**సూర్య రెంజల్**



నిజామాబాద్ మాజీ ఎంపీ, ఉమ్మడి జిల్లాల మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను తెలంగాణ జాగృతి నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. శనివారం హైదరాబాదు లోని మాజీ ఎంపీ,ఎమ్మెల్సీ కవిత స్వగృహంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు.సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీటు లో కవిత పాత్రకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు తీర్పును( క్లీన్ షీట్) ఇవ్వటం హర్షనీయమన్నారు. కలిసిన వారిలో తెలంగాణ జాగృతి జిల్లా అధికార ప్రతినిధులు సర్పంచ్ తెలంగాణ శంకర్, తిరుపతి రాము తదితరులు ఉన్నారు.

## కూనేపల్లి నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

**సూర్య రెంజల్**



మండలంలోని కూనేపల్లి నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఈరవోయిని లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గా సుద్ధ పోశెట్టి, కోశాధికారిగా రోడ్డ లింగం, ఉపా ధ్యక్షులుగా సిబ్బుల సాయిలు గా, సలహాదారులుగా కరణ్ రెడ్డి, దేవిదాస్, సాయిబాబా,రాజేశ్వర్ లను నూతన కమిటీగా ఎన్నుకున్నట్లు సర్పంచ్ ఈరవోయిని మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు. ఈ కమిటీ నిర్మాణ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు రాజు, యాదగిరి, సాయిలు, శివకుమార్, సురేష్, సాయిలు తదితరులు ఉన్నారు.

## ప్రొఫెసర్ సౌందర రాజన్ మృతి అర్చకులకు తీరని లోటు

**సూర్య- బిక్కనూర్**



చిలుకూరు బాలాజీ దేవాలయ చైర్మన్, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ యం.వి.సౌందర రాజన్ మృతి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్చకులకు తీరని లోటని, సిద్ధ రామేశ్వర స్వామి దేవాలయ ఆనువంశ అర్చకులు,తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అర్చక విభాగ అధ్యక్షుడు కొడకండ్ల రామగిరిశర్మ ఆవేదన వ్యక్తం చేశారు. శని వారం స్థానిక సిద్ధిరామేశ్వర ఆలయ ప్రాంగణంలో సౌందర రాజన్ అకాల మృతి పట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొడకండ్ల సిద్ధగిరి శర్మ, న్యాలకంటి రాజేశ్వరశర్మ, ఆలయ సిబ్బంది బాల్యాల లక్ష్మీనారాయణ, అశోక్, వీరయ్య,వెంకటేశం, సుమ, మల్లయ్య,కుర్మ లక్ష్మీ, ఈగలక్ష్మి ప్రభృతులు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమంలో హాజరైన సర్పంచులు

**సూర్య బాల్కొండ / మెండోరా**





పంచాయతీ రాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ మధ్య నూతనంగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19న ప్రారంభమైన శిక్షణ తరగ తులు 28 వరకు నిర్వహి స్తున్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ అకా డమీలో శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. మెండోరా మండలం నుంచి ఆయా గ్రామాల సర్పంచులు ఇట్టి కార్యక్రమంలో హాజరయ్యారు హాజరైన వారిలో .మెండోరా సర్పంచ్ బుట్టడి ప్రమోద్, కోడిచర్ల వేల్పూర్ శ్రీనివాస్, బుస్స పార్ నూతపల్లి శ్రీనివాస్,తండా సర్పంచ్ రవి నాయక్, దూద్గమ్ సర్పంచ్ బాబా,చాకిర్యాల్ సర్పంచ్ బద్రి శ్రీను,తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధుల మంజూరు

**సూర్య- బిక్కనూర్**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంది రమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మా ణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అంది స్తుందని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. శనివారం మండలంలోని బస్వాపూర్ లో ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారుడి ఇల్లును వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామంలో అర్హులైన వారు ఉంటే ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్నగారి బాగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సిద్ధిరాములు, తుడుం జీవన్, యూత్ నాయకుడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పట్ల కక్షపూరిత వైఖరి వీడాలి

## -టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓ.రమేష్

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



తెలంగాణ ప్రభుత్వానికి విద్యా కమిషన్ సమర్పి ంచిన నివేదికలో ఉపాధ్యాయుల పట్ల కక్షపూరిత వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓ.రమేష్ అన్నారు. శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ సిఫార్సులు ఉపాధ్యాయులను భయబ్రాంతులకు గురిచేసేలా ఉన్నాయని విమర్శిం చారు. అధిక జీతాల పేరు తో విమర్శలు చేయడం, అడ్వాన్స్మెంట్ స్కీంలను రద్దు చేయాలని సూచించడం, పనితీరు ఆధారంగా ప్రమోషన్లు లేకుంటే ఉద్యోగం నుంచి తొలగింపు వంటి సిఫార్సులు చేయ డం అన్యాయమని అన్నారు. ఇతర శాఖల ఉద్యోగు లకు లేని కఠిన నిబంధనలు కేవ లం ఉపాధ్యా యులకే విధించడం సరికా దని స్పష్టం చేశారు. విద్యార్థుల వ్యక్తిగత భేదా లను దృష్టిలో ఉంచు కుని బోధన సాగుతుంద ని, కానీ ఫలితాల పేరు తో ఉపాధ్యా యులపై అధిక ఒత్తిడి తీసుకువ స్తున్నారని వాపోయారు. అకాడమిక్ క్యాలెం దర్కు విరుద్ధ ంగా పలు కార్యక్ర మాలు అమలు చేయ మని ఒత్తిడి పెంచుతున్నారని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న పీఆర్సీ, డీఏలు, బిల్లులు, విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయ కుండా ఉపాధ్యా యుల జీతాలపై విమర్శలు చేయడం హాస్యాస్ప దమని అన్నారు. విద్యా కమిషన్ చేసిన సిఫార్సు లను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్క రించుకుని సైన్స్ ఎగ్జిబిషన్ను అత్యంత వైభవంగా నిర్వహించారు. సర్ సి.వి. రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు సొంతంగా తయారు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు మరియు మోడల్స్ను ఎగ్జిబిషన్లో ప్రదర్శించి సందర్శకులను మంత్రముగ్ధులను చేశారు.ప్రాజెక్టుల నాణ్యత మరియు విద్యార్థుల వివరణ ఆధారంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచు కోవాలని, నిత్యజీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను మా పాఠశాల లో ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ చావన్ రాజేందర్, డైరెక్టర్లు నరసయ్య మరియు రాజేందర్ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.

## పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన తాహసిల్దార్

**సూర్య రెంజల్**



విద్యార్థులకు మరియు అంగ న్వాడి చిన్నారులకు బోధిస్తున్న టువంటి విద్య బోధన పై తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తనిఖీ చేశారు. శనివారం రెంజల్ మండలంలోని బాగేపల్లి ప్రైమరీ పాఠశాలలో మరియు అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఒకటో తరగతి నుండి ఐదవ తరగతి వరకు బోధిస్తున్న తీరును ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహార పదార్థాల మరియు శారీరక దృఢ త్వానికి బరువు సూచికలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఆయన వెంట సర్పంచ్ ఆవుల సవిత నరేష్, ఉప సర్పంచ్ జ్యోతి లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, పాముల సాయిలు, ప్రధానోపాధ్యాయులు నరేందర్ శేఖర్, ఉపాధ్యా యురాలు అర్చన,నీలిమ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

**సూర్య బాల్కొండ**




రోడ్డు భద్రతపై బాల్కొండ పోలీసులు శనివారం కిసాన్ నగర్ లో ప్రజలకు అవగా హన కల్పించారు. ఎస్సై శైలేందర్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుళు భాస్కర్, వాసుదేవ్ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని, మద్యం సేవి ంచి వాహనాలు నడపరాదని సూచించారు. ప్రమాదాల నివార ణకు తగిన భద్రత చర్యలు పాటించాలని కోరారు.

## విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**సూర్య బాల్కొండ**



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్క రించుకొని బాల్కొండ మండలం లోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ పరికరాలతో ఎగ్జిబిషన్ నిర్వహిం చడమైనది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన డమే కాకుండా, వారు తయారు చేసిన పరికరాల గురించి, వాటి పని విధానం గురించి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ సైన్స్ కు మన జీవితంతో విడదీయరాని సంబంధం ఉందని, ఈరోజు మనం అనుభవిస్తున్న సకల సౌలభ్యాలు,సౌకర్యాలు సైన్స్ వల్లనే సాధ్యమైందని ,అందుకు కృషిచేసిన శాస్త్రవేత్తలకు మనం రుణపడి ఉన్నామని, విద్యార్థులు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు శాస్త్రీయ అవగాహన కలిగి ఉన్నప్పుడే, సమాజంలోని మూఢత్వాన్ని తొలగించగలమని అన్నారు.ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీవీ రామన్ స్ఫూర్తితో విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమాజానికి ,దేశానికి ఉపయోగపడే ఆవిష్కరణలు రూపొందించాలన్నారు. మాట్లాడుతూ అనేక సమస్యలకు పరిష్కారం చూపే విధంగా నూతన ఆవిష్కరణలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లా ప్రతిభను చాటాలన్నారు. నూతన ఆవిష్కరణలు సమాజానికి వాటి ఉపయోగం అనే అంశంపై సెమినార్ నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్, గోపి, శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు ఏ ఏ రామ్ కిషన్, రూప ,బి శంకర్, సురేష్ కుమార్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ , కౌన్సిలర్ ను సన్మానించిన ఒకటో వార్డు హనుమాన్ మందిర్ కార్యవర్గం

**-వార్డులో సమస్యలు ఉన్న ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్**

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఒకటవ వార్డు కౌన్సిలర్ గాయత్రి శ్యామ్ ను శనివారం , ఒకటో వార్డులోని పబ్బతి హనుమాన్ మందిర పాలకవర్గం శాలువాతో సన్మానించి పూల బోకెను అందజేశారు.ఈ సందర్భంగా వార్డులోని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసు కురాగా సమస్యలు ఉన్న ప్రాంతాలలో తిరిగి త్వరలోనే పరిష్కారం చేస్తానని అన్నారు అలాగే ఇందిరమ్మ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని తెలుసుకొని వెంటనే అధికారులతో మాట్లాడి వెంటనే బిల్లులు వచ్చేలా చూడాలని తెలిపారు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్బతి హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షులు నాగుల నర్సింలు ఉపాధ్యక్షులు బాలరాజ్ కార్యదర్శి ఆంజనేయులు కోశాధికారి కృష్ణ, సందిరి ఎల్లేష్ కమిటీ సభ్యులు వార్డు ప్రజల తో పాటు ప్యాలాల (కొండం గారి) రాములు తదితరులు పాల్గొన్నారు



## పిల్లలే ఉపాధ్యాయులుగా మారిన వేళ

**- గండి మాసానిపేట పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం**

**- ప్రధానోపాధ్యాయులు రాజులు చేతుల మీదుగా బహుమతులు అందుకున్న విద్యార్థులు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని గండి మాసానిపేట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం 10 వ తరగతి , విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యా యులుగా మరి 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించా రు.ప్రధానోపాధ్యాయునిగా శ్రీతేజ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా మమత,సరోజ, మదన్, సందీప్, పిఈటిలు గా శాలింరాజు, భూలి, అటెం డర్ గా సాయిగణేష్ వ్యవహరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయు లుగా మారిన వేళ వారి ఆనందానికి అంతే లేదు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట రమణ,సుభాష్, సాయిలు,మురళి,శివలింగం, సంజీవులు,రాధిక, ఆనంద్ లు పాల్గొన్నారు.

## సన్ వే పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహణ

**సూర్య,బీర్కూర్**



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్క రించుకొని సన్ వే పాఠశాలలో విద్యా ర్థులు తమ యొక్క సైన్స్ ఆవిష్కరణలు ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా మండ ల విద్యాధికారి వెంకన్న హాజరై మాట్లా డారు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతి భను వెలికి తీయడానికి సైన్స్ ఆవిష్క రణలు ఎంతగానో ఉపయోగపడతా యని, వారిలో ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను బయటకి తీస్తాయని తెలియజేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండ ల విద్యాధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండె ంట్ శేఖర్ యాదవ్, ప్రధానోపాధ్యాయు లు నాగ పరమేశ్వర్, ఉపాధ్యా యులు హనుమంతరావు, రాము పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల పిఆర్టీయు అధ్యక్షుడు లింగంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మెంగారం రవీందర్ శర్మ శుక్రవారం ఉదయ ం గుండె పోటుతో మృతి చెందా డు.విషయం తెలుసుకున్న పిఆర్టీ యు రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి శనివారం లింగంపేట్ కు చేరుకొని రవీందర్ శర్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.వీరి వెంట పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు కుషాల్,ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాలు,పిఆర్టీయు నాయకులు,మండల ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి దాతలు ముందుకు రావాలి

**సూర్య,బీర్కూర్**




బీర్కూరు మండల కేంద్ర ంలో లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో మెగా రక్తదాన శిబిరానికి దాతలు ముం దు కు రావాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్ తెలిపారు. ము న్నూరు కాపు సంఘంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి దాతలు ముందుకు వచ్చి రక్తదాతలుగా నిలిచి ప్రాణాలను కాపాడాలని మనం చేసే చిన్న సహాయం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ ఒక యూనిట్ రక్తం ఇచ్చి ఎంతోమంది కుటుంబాలకు ప్రాణదాతగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన తెలిపారు.

# పెరిగిన కరువు బత్యాన్ని వెంటనే అమలు చేయాలి

**సూర్య ఇందూర్**

బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పెరిగిన కరువుభాత్యాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీగా శ్రామిక భవన్, కోటగల్లీలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీడీ పరిశ్రమ లో సుమారు 7 లక్షల మంది బీడీ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వీరికి కరువు భత్యం 55 పాయింట్లు పెరిగింది. పాయింటుకు పది పైసలు చొప్పున రూ 5- 50 పైసలు చొప్పున ప్రతి 1,000 బీడీలకు అదనంగా కూలి చెల్లించాలి అదేవిధంగా నెలసరి జీతాల ఉద్యోగులకు నెల




ఒకటి 165 రూపాయలు పెరిగింది అదేవిధంగా బీడీ ప్యాకర్లకు రోజుకు రు 5- 50 పైసలు చొప్పున వివిధ నమూనాగలిగినటువంటి బీడీ ప్యాకింగ్ కు లక్షకు ఎంత అనేటటువంటిది నిర్ణయించబడుతుంది. ఈ పెరిగినటువంటి కరువు భత్యం 1 - 4- 2026 నుంచి అమల్లోకి వస్తుంది . ఈ కరువు భత్యం పెరుగుదల రాష్ట్రంలో గల 7 లక్షల మంది బీడీ కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది.కనుక బీడీ లుచుట్టే కార్మికులు నెలసరి వేతనాల ఉద్యోగులు బీడీ ప్యాకింగ్ కార్మికులు అందరూ ఐక్యంగా సంఘ టితంగా యజమాన్యాలతో పోరాడి అమలు చేయించుకోవాల్సిందిగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ కార్మికులందరికీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ ప్రెస్ మీట్ లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. వెంకన్న, రాష్ట్ర కోశాధికారి డి.రాజేశ్వర్, జిల్లా నాయకులు పి.సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నాగిరెడ్డి పేట పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరం

**- ప్యాసింజర్ వాహన డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి - స్పష్టమైన చూపు - సురక్షిత డ్రైవింగ్‌కు కీలకం**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఆరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కంటి పరీక్షల శిబిరాన్ని డీఎస్పీ శ్రీనివాసరావు ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి, స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి యస్. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని




ఏర్పాటు చేశామన్నారు. రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎల్లారెడ్డి వారి సహకారంతో డాక్టర్ రామ్మోహన్ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన డ్రైవర్లకు కంటి అద్దాలను ఎల్లారెడ్డి డియస్పి శ్రీ యస్. శ్రీనివాస్ రావు గారు, ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, ఎస్సై భార్గవ్ గౌడ్ అందజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాలను నడిపే డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే బాధ్యత డ్రైవర్లపై ఉందని పేర్కొన్నారు.కంటి చూపు సమస్యలతో వాహనం నడపడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని, అందువల్ల డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, భార్గవ్ గౌడ్, పోలీసు సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకున్న కాలభైరవ స్వామి చైర్మన్ చింతల శంకర్ నేత తో. ఎల్లారెడ్డి రెండవ వార్డ్ కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్...!

**సూర్య ఎల్లారెడ్డి**



కాలభైరవ స్వామి చైర్మన్ చింతల శంకర్ నేత ,రెండవ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్ తో కలిసి శనివారం ఏడుపాయల వన దుర్గా మాతను దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో మెలగాలని దుర్గామాత అమ్మవారికి మొక్కుకున్నట్లు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు జక్కుల సంతోష్ కుమార్, గౌలపల్లి మల్లేష్, కారంగుల సుజిత్, రెండవ వార్డు యువకులు నవీన్,హర్ష, రాహుల్ , భైరు, పురుషోత్తం, రాజు,ప్రకాష్, కన్నయ్య, ఉన్నారు.. !

## ఘనంగా జాతీయ సైన్స్ డే దినోత్సవం

**సూర్య కమ్మర్ పల్లి**




మండల కేంద్రంలోని ఉషాజ్యోతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం పాఠశాలలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గిరి బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి,సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గిరి బాబు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనం నుంచే పరిశోధనాత్మక ఆలోచనలు అలవర్చుకోవాలని అన్నారు.సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ఆయన ఆకాంక్షించా రు.విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ నమూనాలను ఆయన ఆసక్తిగా తిలకించి,వారి ప్రతిభను అభినందించారు.విద్యార్థులు ప్రదర్శించిన ప్రయో గాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠ శాల సైన్స్ ఉపధ్యాయుడు వి.అన్వేష్ , ప్రధానోపాధ్యాయురాలు రూపశ్రీ, ఉపాధ్యాయులు సౌందర్య, నిరోష, సుమలత,భార్గవి,వినిత,స్రవంతి, రవీన, నికిత,రూపాలి,హంస,వీణ విద్యార్థులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుక...!

**-ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా జరిపారు జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పుష్పాలను సమర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో ఉన్నటువంటి గొప్పతనాన్ని వివరిస్తూ, ఆధునిక విజ్ఞాన శాస్త్రం దాని లోపల ప్రత్యేకత లను, నైపుణ్యాలను,వివరించారు విద్యార్థులు కూడా పరిశోధనల వైపు వెళ్లి మంచి భవిష్యత్తును పొందాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి అరుణ్ కుమార్ సెన్సార్ అద్దాలను తయారుచేసి కండ్లు లేనివారు ఈ సెన్సార్ అద్దాలను ఉపయోగించడ శీవల్ల ముందు అడ్డొచ్చేటువంటి వస్తువులు కానీ ఏవైనా ఈజీగా సెన్సార్ సౌండ్ వల్ల తెలుసుకోవచ్చని తన ప్రయోగం ద్వారా వివరించాడు. ఇందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకు లందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం చంద్రకాంత్,ఐ కే సి సమన్వయకర్త డాక్టర్ వి శంకరయ్య, ఎన్.ఎస్.ఎస్ విభాగం అధిపతులు చంద్రకాంత్, రాణి, డాక్టర్ గోదావరి, డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్దు రాజు, శశిధర్, సంతోష్,సురేష్ రెడ్డి,సంగీత, కీర్తి స్వప్న, దశరథ్, మహమూద్ అధ్యాపకేతరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల రికార్డ్ అసిస్టెంట్ ఆత్మహత్య.

**సూర్య నసురుల్లాబాద్.**



బాన్సువాడ పట్టణంలో విషాద ఘటన చోటు చేసుకుంది. బాన్సువాడ ఎస్ఆర్ ఎన్ కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విధులు నిర్వహిస్తున్న రికార్డ్ అసిస్టెంట్ షేక్ అహ్మద్ (50) కళాశాల రెండో అంత స్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పై నుంచి దూకడంతో ఆయన తలకు తీవ్ర గాయమై అక్కడి కక్కడే మృతి చెందినట్లు స్థాని కులు తెలిపారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**సూర్య వేల్పూర్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంక్సాపూర్ నందు ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని ఆరు నుండి పదో తరగతి విద్యార్థులతో వివిధ రకాల మోడల్స్ ని తయారు చేయించి సైన్స్ మేళాను ఈరోజు భౌతిక రసాయన శాస్త్రం ఉపాధ్యాయులు పీ రఘునాథ్ మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో లో ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రసాయన శాస్త్ర లెక్చరర్ దేవరం హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ తయారు చేశారు. వాటిలో లిఫ్ట్ ఇరిగేషన్ విథౌట్ కరెంట్ పేదవాడి ఏసి ప్యాడి డ్రైవింగ్ మిషన్ వాటర్ ప్యూరిఫై మిషన్ మంకీ గన్ రోడ్ స్వైపింగ్ మిషన్ బ్రిక్స్ లిఫ్టింగ్ మిషన్ పెరిస్కోప్ రేణు వాటర్ హార్వెస్టింగ్ మొదలైన దాదాపుగా 50 రకాల నమూనాలు విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో ద్వితీయ స్థానంలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు మెమెంటోలు పెన్నులు బహుమతులుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రవిచందర్, రాజేంద్ర, దేవరాజ్, కాంతయ్య, సదాశివ్, వినోద్ ,శ్రీదేవి, శ్రీలక్ష్మి, దేవ సుకన్య, యమున ,రాజు, వేణుగోపాల్ రెడ్డి, సిఆర్పి మూర్తి పాల్గొనడం జరిగింది.

## నాగిరెడ్డిపేటలో జాతీయ సైన్స్ దినోత్సవం

**- విద్యాసంస్థల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు, సైన్స్ పై పోటీలు**

**సూర్య, నాగిరెడ్డి పేట్,**



భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆవిష్కరణలు చేసి విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని కేరళ , శ్రీ సాయి ,స్టాండ్ ఫోర్డ్ ప్రైవేటు పాఠశాలల్లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఆయా పాఠశాలకు చెందిన చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ పై తమకున్న ప్రావీణ్యంతో వివిధ సైన్స్ ప్రాజెక్టులను రూపొందించి వాటిని ప్రదర్శించారు.కేరళ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ హాజరై విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను పరిశీలించి శాస్త్ర విజ్ఞానం పై ఆసక్తి పెంపొందించుకోవాలని, పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థులకు ఆయన సూచించారు. విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వీక్షించారు.ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల జిమ్మీ , శ్రీ సాయి స్కూల్ ప్రిన్సిపాల్ మహ్మద్ రఫీ, స్టాండ్ ఫోర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ సుశీల్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై గ్రామ సభ

**సూర్య,లింగంపేట్**




గ్రామ అభివృద్ధి పను లపై గ్రామ సభలో పలు తీర్మానాలు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి అశ్వక్ తెలిపారు.శనివారం లింగంపేట్ మండ లంలోని పోల్కంపేట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ దివిటి రమేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించామన్నారు.ఇట్టి సమావేశంలో గ్రామ అభివృద్ధి పనులతో పాటు తడి పొడి చెత్త సేకరణ,ట్రేడ్ లైసెన్స్,చికెన్ సెంటర్ వ్యర్థాలపై తీర్మానాలు చేయడం జరిగిందన్నారు.గ్రామంలో చేపట్టె అభివృద్ధి పనులపై చర్చించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు,అంగన్వాడీ టీచర్లు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు,ఆశ కార్యకర్తలు,గ్రామస్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతు ఇంటర్ విద్యార్థి మృతి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన చాకలి శివకుమార్ 17 అనే విద్యార్థి చికిత్స పొందుతు మృతి చెందాడని ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.లింగంపేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడిని ప్రస్తుతం జరిగే ఇంటర్ రెండవ సంవత్సరం ఎగ్జామ్ రాస్తూ పరీక్షలు సరిగ్గా రాయలేక ఫెయిల్ అయిపోతానేమో అని భయపడి శుక్రవారం 27 న ఉదయం 8 గంటల సమయంలో వారి పొలం వద్ద గుర్తు తెలియని గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు విద్యార్థిని చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ తరలించి చికిత్స నిర్వహించారు. శనివారం 27 న రాత్రి 10:56 నిమిషములకు చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడన్నారు.విద్యార్థి మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.